
# భావ వీణ


# BHAVA VEENA

International Journal of Telugu Literary, Culture & Language Study

Vol: 14 Issue No. 11 (1) Monthly November 2017 ISSN No.: 2456-4702

# Contents (విషయ సూచిక)


1. ఆధునిక కవిత్వం - ప్రపంచీకరణ - ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, ..... 5
2. శిక్షణోపాధ్యాయుల భాషా నైపుణ్యాలు - - ప్రవాసీ చిన్నయ్య ..... 12
3. పాలమూరు వలస సాహిత్యం - ఆవుల బాలస్వామి ..... 16
4. లలిత గీతాలలో నదీ ప్రవాహం - డా॥ శ్రీపాద సీతామహాలక్ష్మి సత్యవతీ పేరమాంబ ..... 19
5. దాస సాహిత్యం - రామదాసు - ప్రభావం - డా॥ వి.త్రివేణి ..... 22
6. పరిశోధకుడిగా ప్రభాకరశాస్త్రి - డా॥ యం. శివప్రవీణ్ ..... 37
7. రాసాని 'ముల్లుగర్ర' కథాసంపుటి - మహిళ - జి.సుభాషిణి ..... 40
8. సప్తవర్ణాల ఇంద్రధనుస్సు - నల్లపనేని విజయలక్ష్మి ..... 42
9. శకుంతల - వ్యక్తిత్వవికాసిని - డా. ఎ. రవీంద్రబాబు ..... 45
10. మలిదశ తెలంగాణా ఉద్యమంలో 'పాట' - డా. జరుపుల రమేష్ ..... 49
11. తెలంగాణ తొలి వెలుగులు ఒద్దిరాజు - అనిల్ నూకల ..... 52
12. కుల అస్తిత్వోద్యమాల ఆది కావ్యం-గబ్బిలం - డా.చింతం ప్రవీణ్ కుమార్ ..... 55
13. వ్యాపార మృగం - మానవ విలువల మార్పు - బి. అరుణ ..... 58
14. వరకట్నవిముక్తి కై ఉద్యమించిన కాళ్ళకూరి - కె. ఖాజన్న ..... 61
15. పుట్టపర్తి వారి పీఠికలు - ఆచార్య గోగినేని యోగ ప్రభావతీదేవి ..... 63
16. సాహితీ సమరాంగణ సార్వభౌముడు - శ్రీమతి మెంటే రాణిరత్నకుమారి ..... 65
17. కటుకోజ్వల ఆనందం కవి- పదాలు - కటుకోజ్వల లాల్‌బహదూర్ శాస్త్రి ..... 68
18. ప్రాచీన సాహిత్య విమర్శ - ఒక సమాలోచన - డా॥ కందాళ శోభారాణి ..... 71
19. పోతన భాగవతం - పురుషార్థ స్కంధం - భాగవతరత్న డా. వీపూరి వేంకటేశ్వర్లు ..... 77
20. సురవరం ప్రతాపరెడ్డి వ్యాసాలు - డా॥ ఏటూరు జ్యోతి ..... 81
21. భక్తిసాహిత్యం - మానవీయత - డా॥ చవ్వా వెంకటరెడ్డి ..... 84
22. బలివాడ కాంతారావు కథలు- సామాజిక - డా. సిహెచ్. వి. మహాలక్ష్మి, డా. ఎస్.కె.ఎల్. సునీత ..... 89
23. విశాఖ ఏజన్సీ కోదు తెగ ప్రజలు - పెనుమాక రాజశేఖర్, డా॥ ఎన్.వి. కృష్ణారావు ..... 92
24. అనంతపురం వాడుక భాష - ధ్వనిమార్పులు - డా.వై.స్వరూపరాణి ..... 95
25. తిరుమల సూక్తులు - అనుభవైక నైవేద్యాలు - మానువాడ రామాంజనేయులు ..... 100
26. గోరటి వెంకన్న కవిత్వం - గ్రామీణ జీవితం - మంద విజయ కుమార్ ..... 102
27. ముదిగంటి సుజాతారెడ్డి సాహిత్యం - రాజకీయ - డా॥టి.చక్రధరస్వామి ..... 105
28. కాళోజి కవిత్వంలో - జనజీవన చిత్రణ - డా॥ సిద్దెంకి యాదగిరి ..... 111
29. దిగంబర కవిత్వం - డా. ఎన్.ఈశ్వర రెడ్డి ..... 115
30. శ్రీమతి కె.వాసవదత్తరమణ రచనలు - - ప్రవీణ సనకా ..... 120
31. పోతన - భాగవత వైశిష్ట్యం - పొన్నెకంటి స్వప్న ..... 123
32. ప్రజా చైతన్య గీతం - దామెర రాములు - మచ్చ విజేందర్ ..... 126
33. సర్వ శిక్షా అభియాన్ కథా పుస్తకాల్లోని గేయాలు - జి. వీరయ్య ..... 130

BHAVAVEENA
Vol. 14, Issue. 11 (1), November-2017.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253



# మలిదశ తెలంగాణా ఉద్యమంలో 'పాట'

- డా. జరుపుల రమేష్
శాఖాధిపతి, తెలుగు శాఖ, ఎస్.ఆర్. & బి.జి.యన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖమ్మం.

(ఇటీవల కాలంలో 'ఎల్లడి' కవితా సంకలనాన్ని తెలంగాణా రచయితల వేదిక ఆదిలాబాద్ జిల్లా వారు తీసుకొచ్చారు. ఈ సంకలనంలో ముప్పై నాలుగు కవితలు, పదమూడు పాటలు ఉన్నాయి. నేను ఈ వ్యాసం కొరకు పదమూడు పాటలను తీసుకొని మలిదశ తెలంగాణా ఉద్యమంలో 'పాట' అందించిన ఉత్తేజాన్ని తెలియజేయడమే ఈ వ్యాసం యొక్క ఉద్దేశం.)

## 1.1. పరిచయం :

మానవుడు సంఘజీవి అన్నాడు అరిస్టాటిల్. మానవుడు ఈ సమాజంతో అవినాభావ సంబంధాన్ని కల్గి ఉండాలి. ఈ లక్ష్యంతోనే అనాది కాలం నుండి మానవుడు సంఘంగా ఉంటూ తనతో పాటు సమాజాన్ని అభివృద్ధి లోగిల్లోకి తేవడానికి ప్రయత్నించాడు. చాలా వరకు సఫలీకృతుడ య్యాడు. కాలం మారిన తరుణంలో, ఆలోచనలకు బానిసై కొంత వరకు సంఘానికి దూరంగా ఉండడానికి ప్రయత్నిం చాడు. ఒంటరిగా ఉంటే పడిపోతానని తెలుసుకొని మళ్ళీ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఇది మానవుడు సాధించిన తొలి అభివృద్ధి.

తొలి అభివృద్ధిలో మానవుడు వందల సంవత్సరాలు ప్రయాణం సాగించాడు. ఆ ప్రయాణంలో అన్య మనస్కులైన (భిన్న సంస్కృతి) మనిషి మనిషితో సంబంధాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా కొనసాగించాడు. భిన్న ఆలోచనలు కలగలిసిన వేళ నా దేశాన్ని, నా మతాన్ని, నేను కాపాడుకోవాలనే ఆలోచన, ఆశ బయల్దేరింది. ఈ విధానంలో మానవుడు కొంత కాలం ప్రయణం చేశాడు. ముష్టి యుద్ధాలతో ప్రారంభమైన జీవితాలు ఫిరంగి తుపాకులతో పోరాడే అంత వరకు చైతన్యాన్ని సమకూర్చుకున్నాడు. ఈ ఫలితమే నేటి సమాజం.

స్వాతంత్ర్య భారతదేశంలో అనేక అంతర్గత పోరాటాలు, సాంస్కృతిక ఉద్యమాలు, ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమాలు జరిగాయి. అస్తిత్వ ఉద్యమాల్లో అత్యంత ప్రముఖమైనది, చారిత్రాత్మకమైనది, ప్రజా చైతన్యంతో కూడుకున్న ఉద్యమమే 'తెలంగాణ అస్తిత్వ ఉద్యమం'.'జల్, జంగిల్, జమీన్' అనే నినాదంతో రజాకార్లతో పోరాటం చేసి అమరుడైన తెలంగాణ గిరిజన ముద్దు బిడ్డ కొమురం భీం! ఇదే స్ఫూర్తితోనే తెలంగాణా ఉద్యమం మరింత విస్తృతమైంది. ప్రాంతీయ ఉద్యమం రావడానికి ఇదీ సమస్య అని చెప్పలేం. అనేక సమస్యల కలయిక. తాగడానికి, వ్యవసాయానికి నీరు లేదు, బతకడానికి పని లేదు, చెయ్యడానికి ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడడమే ఉద్యమాలకు దారి తీస్తాయి. తెలంగాణా ఉద్యమాన్ని, తెలంగాణ ఉద్యమ చరిత్రను పరిశీలించినా ఇంచుమించు ఈ పోరాట ఫలితాలే కనిపిస్తాయి. మనిషిని ఆకలి ఎంతటి పనినైనా చేయిస్తుంది అంటారు. తెలంగాణాలో చాలా జీవితాలు ఆకలి కడుపుల్తో దేశంకాని దేశం వలస వెళ్లి పుట్టిన గడ్డకు తిరిగిరాని దౌర్భాగ్యపు బతుకుల గాథలు కనిపిస్తాయి.

సమాజం అంటే వ్యక్తి కాదు. సమాజం అంటే సామూహిక శక్తి. సామూహికంగా సంపాదించిన సంపాదనలో వచ్చిన మూలధనంలోని పంపకం సక్రమంగా ప్రపంచ దేశాల్లో జరగకపోవడం వల్లనే, అనేక సమస్యలు, విప్లవాలు, తిరుగుబాట్లు, యుద్ధాలు జరిగినట్లు చరిత్రకారులు అభిప్రాయం. కానీ, నీరు, భూమి, అడవులు, ఖనిజాలు లాంటి అనేకమైన ప్రకృతి సంపదనంతా కొందరికే కావాలనుకోవడం మానవ తప్పిదమయింది. భారత మేథావులు ఈ విషయాన్నే ఎన్నో యేండ్ల నుండి విశ్లేషించి చెప్పుకుంటూ వచ్చారు.

## 1.2. జీవితంలో 'పాట' ప్రాధాన్యత :

ఏ ఉద్యమం జరిగినా ప్రజల్లో ముందుగా చైతన్యం తీసుకొచ్చే ప్రక్రియ గేయం(పాట). ఆదిమ కాలం నుండి నేటి వరకు ప్రజల జీవితాల్లో కీలకమైన స్థానాన్ని పొందినది పాట. పూర్వ కాలంలో 'హైలెస్సొ ఓ లెస్సొ' నుండి మొదలు పెడితే నేటి తెలంగాణ ఉద్యమ పాట వరకు అంతే స్థాయిలో పాట తన స్థానాన్ని ప్రజల గుండెల్లో పదిలం చేసుకుంది. మొదటి నుంచీ తెలంగాణకు కుట్రపూర్వకంగా జరుగుతున్న మోసం, వంచనలు మొదలుకొని నిన్నటి ఉద్యమం వరకు తెలంగాణ ప్రజలకు అండదండగా ఉన్నది పాటే! సాహిత్య పరంగా కవిత్వం, కథ, నవల, నాటకాలు ముందు వరసలో ఉన్నా, అన్ని ప్రక్రియల కన్నా ముందు వరసలో ఉన్నది పాటే!

"పని నుంచి పాట పుట్టింది అనేది సాధారణంగా చెప్తూ వస్తున్నమాట. పనిలో ఒక లయ ఉంటుంది. పనిలో లయ ఉండడం వల్ల పని నుండి పాట పుట్టిందని భావించడానికి ఆస్కారం ఏర్పడింది. నాట్లపాటలు, పడవపాటలు, మోట పాటలు, విసుర్రాయి పాటలు, దంపుడు పాటలు మొ.నవి చూసి పని నుంచి పాట పుట్టిందని కొందరు బలంగా నమ్మారు"ని ప్రముఖ తత్త్వవేత్త బి.ఎస్. రాములు అభిప్రాయపడ్డారు. పాట అనేది మనిషి ఆలోచన నుండి పుట్టిందని



Bly

106

BHAVAVEENA
Vol. 14, Issue. 11 (1), November-2017.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


చెప్పవచ్చు. సంతోషంలో ఉన్నప్పుడు పాడుకోవడానికి, దు:ఖం లో పాడుకోవడానికి ఆలోచనకు తట్టేది పాటే.

పాట నిరంతరం ప్రవహించే ఒక నది లాంటిది. ఆదిమ కాలం నుండి మానవ నాగరికత అవిష్కరణ వరకు పాట మనిషిని వెంటాడుతూనే ఉంది. పుట్టిన వెంటనే పాట, అమ్మ ఒడిలో పాట, బడిలో పాట, జీవనయానంలో పాట, చితి మంటల వరకు పాట మనిషిని వెన్నంటి ఉన్నది. దేశ సంపద ఉత్పాదనలో పాట ముఖ్యమయింది. శ్రమ జీవులు శ్రమను మరిచిపోవడానికి వారి ఊపిరిలో నుండి పాట పుట్టింది. పాట శ్రామిక వర్గాలదే కాని ఉన్నత వర్గాలది ఎన్నటికి కాదు, కాకూడదు. ఏ వర్గం ప్రయోజనాల కోసం పాట పుట్టిందో ఆ వర్గ ప్రజలే ఆ పాటను కాపాడుకోవాలి. సామాజిక న్యాయం కోసం, సామాజిక మార్పుకోసం, మానవీయ విలువలు, సంస్కృతి పెంపొందిచండం కోసం పాట గొప్ప సాధనం. పాట గొప్ప రస సృష్టి క్రమం. పాట ఉద్యమాలకు ఊపిరి అయింది. మానవ జీవితాన్ని, పాటను విడదీసి చూడలేము. రెండింటి మేలుకలయికే పాట.

## 1.3. తెలంగాణా ఉద్యమంలో పాట :

కళ కోసం కళ కాదు. కళ ప్రజల కోసం, సమాజం కోసం. కళ జీవితాలను మార్చాలి. కళలు సమాజం ఎదుగు దలలో ముందు వరసలో ఉండాలి. తన కొరకు తాను బ్రత కడం ముఖ్యం కాదు. మనిషి సమాజం కొరకు బ్రతకాలి. దు:ఖపడుతున్న వారిని ఓదార్చాలి. ప్రజల్లో సహృదయతను, సంస్కారాన్ని, స్పందనల్ని, మానవీయ విలువలను తట్టి లేపాలి. అంతేకాదు పాట ధిక్కార స్వరం కావాలని' గూడ అంజయ్య అభిప్రాయపడ్డారు.

దేశానికి స్వాతంత్ర్యం కావాలని పోరాటం చేసిన ఉద్యమంలో పాట ఎంతో కృషిచేసింది. 'వందేమాతరం' పాట అనేక మందిని ఉద్యమాల్లోకి నడిపింది. తదుపరి నక్సల్‌బరి ఉద్యమానికి ఊపిరయింది పాట. పిడికిలి బిగించి, కత్తుల వంతెనలు దాటి, నోళ్ల తెరుచుకున్న జైలు గోడలు దాటి గోదావరి నదీతీర ప్రాంత ఉద్యమాల్లో సింగరేణి కార్మికుడి సైరన్‌మోతయింది. "ఊరు మనదిరా!" అంటూ ఊళ్ళకు ఊళ్ళనే ఉద్యమాలుగా మలిచింది పాట.సిరిసిల్ల జగిత్యాల పోరాటాల పొద్దయింది పాట. ఉద్యమాలకు బాటయింది పాట. నేడు జరుగుతున్న ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో జయకేతనం ఎగురవేసింది పాట. ప్రజాగాయకుడు గద్దర్ నుండి నేటి చిన్న పిల్లాడి వరకు తెలంగాణాలో సగర్వంగా పాడుకుంటూ ప్రజలను ఉద్యమాల వైపు నడిపిస్తున్న ప్రక్రియ పాట.

గూడ అంజయ్య రాసిన 'శివుడా!' అనే పాట పరిశీలిస్తే "శివుడ నీ శిరసు పై గంగెందుకూ?/ సాగనంపగ రాద తెలంగాణకు/ తాగు నీరే లేదు తెలంగాణలో/ ఇంక సాగు నీరెక్కడిది తెలంగాణలో/ నదులున్న ఫలమేమి తెలంగాణలో / మడి తడువ దాయే గదా తెలంగాణలో/ గంజిగటుకే లేక తెలంగాణలో/ అయ్యొ పసిబిడ్డలమ్ముకునే తెలంగాణలో" (ఎల్లడి. పుట: 92)అంటూ సాగిన పాటలో ఎంతో కఠోర వాస్తవం దాగి ఉంది.

ప్రజల్లో ప్రత్యేక తెలంగాణ కావాలనే ఆలోచన వచ్చిందే నీరు కోసం. పది జిల్లాలతో నైసర్గిక స్వరూపం కల్గి ఉన్న తెలంగాణలో ప్రధానంగా రెండు నదులు ప్రవహిస్తున్నాయి. ఒకటి గోదావరి, రెండు కృష్ణ. తెలంగాణలో అనాది కాలం నుండి వర్షపు నీరు పైనే ఆధారపడ్డారు. తెలంగాణ నుండి ప్రవహిస్తూ వెళుతున్న గోదావరి జలాలు తెలంగాణ ప్రజలకు ఎంత వరకు ఉపయోగపడుతున్నాయి. ఎందుకు ఆ నీళ్ళను తెలంగాణ పల్లె పల్లెకు మలచలేకపోయారు. ఎన్ని వందల కిలోమీటర్లు ప్రయాణం చేసినా, తెలంగాణలో దుబ్బ చెలుక, ఎర్రమట్టి, నల్ల రేగడి నేలలు కనిపిస్తాయి తప్ప ఎక్కడ కూడా పచ్చని పొలాలున్నట్లు కనపడదు. గూడ అంజయ్య అన్నట్లు 'తాగు నీరు లేదు ... ఇంక సాగు నీరెక్కడిది.. నదులున్న... మడి తడువదాయే' అనే విషయాన్ని ఎవరు కాదనగలరు? ఇలా ఉండడానికి జరిగిన కుట్ర నుండి, సంకెళ్ళ నుండి విముక్తి కావాలనుకున్నారు. కనీస అవసరాల్లో తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్న వైనాన్ని కొనసాగించలేమనే చైతన్యం కావాలనుకున్నారని తెలుస్తోంది.

దేశానికి స్వాతంత్ర్యం రాకముందు బ్రిటీషు వాళ్ళు ఈ దేశాన్ని పరిపాలించారు. పాలక విధానంలో ఆంధ్ర ప్రాంతాన్ని బ్రిటీషు వాళ్ళు పరిపాలిస్తే, తెలంగాణా ప్రాంతాన్ని నైజాం పాలకులు పాలించారు. ఒక వర్గం వారు సాంస్కృతిక చైతన్యాన్ని ఇస్తే, మరొక వర్గం వారు భాష నైపుణ్యానికి ప్రాము ఖ్యతనిచ్చారు. కాలం మారిన తరుణంలో భాష నైపుణ్యమే ప్రధానంగా రూపుదిద్దుకుంది. దేశానికి పరపాలక పీడన అంతం అయింది. అనేక రాష్ట్రాలుగా ఆవిర్భావించాయి. వాటిలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. ఈ రాష్ట్రంలో ప్రధానమైనవి తెలంగాణ ఒకటయితే, రెండోది ఆంధ్ర ఒకటి. ప్రాంతాల అభివృద్ధి కోసం కొన్ని ఒప్పందాలు కుదుర్చుకున్నారు. కానీ అవి కాగితానికే పరిమితం అయింది.

'ఓపిక యాడ్దాక ఉందని ఆంధ్రన్నలారా/ చాపకింద నీరైతిరీ ఓ అన్నలారా!/ తెలంగాణోళ్ళంటేనే తేలికగా మాట్లాడ్తర/ తెలంగాణోళ్ళకు తెలివేడ ఉందటర!/ మేమే లేకుంటే మీకు గతిలేదంటూ/ మోసాల జేసుకుంటు మోకాలడ్డము వేస్తూ/ తెగేదాక బలిస్తుంటే తెడ్డే లింగం అనమా?/ మీ ప్రాంతంలో మీరు మా ప్రాంతంలో మేము/ ప్రశాంతంగా ఉందాము పరువుతోన ఉందాము" అంటూ 'హెచ్చరిక' పాటలో మడిపల్లి

BHAVAVEENA
Vol. 14, Issue. 11 (1), November-2017.
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253


ఐద్రయ్య తెలియజేశాడు. ఇందులో రెండు విషయాలు ప్రధానమైనవి.

1. భాషా నైపుణ్యం
2. అభివృద్ధి నైపుణ్యం.

ఈ రెండు తెలంగాణా ప్రజల కంటే ఎక్కువగా ఆంధ్ర ప్రాంత ప్రజలకు వాటి పై ఎక్కువగా అవగాహన ఉండడం వల్ల వీటని సమస్యగా పరిగణించడం జరిగింది. తెలంగాణ మాండలికంలో తెలుగు భాషను మాట్లాడితే ఆనాడు ఒప్పుకోలేదు. తెలంగాణాలో తెలుగు భాష అలా ఉండడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. ఇక్కడి ప్రాంతాన్ని నిజాం ప్రభువులు పాలించడం వల్ల వారి భాష ప్రభావం తెలంగాణ తెలుగు పై ఉండడం అనే విషయాన్ని మరిచిపోకూడదు. ఆంధ్ర ప్రాంతాన్ని బ్రిటీషు వాళ్ళు పాలించడం వల్ల ఆంగ్ల భాష ప్రభావం అక్కడ తెలుగుపై ఉండడం. ఈ పాట రచయిత కూడా 'తెలంగాణోళ్ళంటేనే తేలికగా మాట్లాడ్తర' అనే విషయాన్ని వ్యక్తం చేశాడు. రెండోది అభివృద్ధి నైపుణ్యాన్ని పరిశీలిస్తే కూడా ఇదే ధోరణి కనిపిస్తుంది. 'మేమే లేకుంటే మీకు గతిలేదంటూ' అంటూ రచయిత సంబోధించడంలో పై అభిప్రాయమే ప్రధానం. అభివృద్ధిలో వెనకపడ్డ తెలంగాణ ప్రాంతం మేము మీకు అన్ని నేర్పించాము, అభివృద్ధి చేశామనే ధోరణిలో ఉన్నరంటూ వ్యంగ్యంగా ఈ పాటలో చెప్పాడు.

మలయ శ్రీ కూడా "అభివృద్ధిలో మనము ఆంధ్ర అన్నల కంటె/ అన్ని రకంబుల వెనుకనే యుంటిమి"(ఎల్లడి. పుట: 97) అనే ఆక్రోశాన్ని ప్రకటించాడు. ఆజాద్ పాషా "తరతరాల తెలంగాణ గోస జూసిననోడా/ దగాపడ్డ తెలంగాణ దండు నడిపినోడా/ ఆంధ్ర వలస దోపిడీని తరుమ ఉరికినోడా/ తెలంగాణ చీకటిని జూసి వెరువనోడా"(ఎల్లడి. పుట: 97) అంటూ వ్యక్తం చేశాడు. మిగిలిన పాటల రచయితలు కె. నర్సింములు (తెలంగాణ తల్లి), తోడిశెట్టి రాములు ( జయశంకర్ స్మృతిపథం), బండి రాజారామ్ (ద్రోహం), డి.ఎల్.ఎన్.చారి (నవ తెలంగాణ), తోడిశెట్టి రాజశేఖర్ ( స్ఫూర్తిదాత), కామ్లె శ్యామ్‌రావు ( సమైక్య కుట్ర), కాట్లె బాపురెడ్డి (విజయం చూడు), తాడిశెట్టి పరమేశ్వర్ ( తెలంగాణ ఉద్యమ గీతం), బొందిడి పురుషోత్తమరావు ( నా తెలంగాణా మాగాణం), గుంజాల రమేష్ ( మండుతున్న గుండెలు), ఎడ్ల ఆశన్న ( గుజగుజ రేకుల తెలంగాణ) లాంటి రచయితలు తమ పాటల్లో ఆవేదల్ని సూచనల్ని, హెచ్చరికలను, మార్గదర్శకాల్ని తెలియజేశారు.

ఈ సంకలనంలో ఉన్న కవులు ప్రధానంగా ఆదిలాబాద్ జిల్లా పరిధిలోకి తెలంగాణ ఉద్యమాన్ని పాట రూపంగా చిత్రించారు. వస్తువు తెలంగాణ ఉద్యమమే. దారులు వేరుగా ఉన్నా, ఆలోచనలు వేరుగా ఉన్నా ఆశయము ఒక్కటే! తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే ప్రాధానమంటూ ఈ పాటల్లో కనిపిస్తుంది. విద్యార్థులు తెలంగాణ ఉద్యమాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నప్పుడు ఈ ప్రాంతాన్ని పాలిస్తున్న కొంతమంది రాజకీయ నాయకులు తమ అస్తిత్వాన్ని మరిచి పోయి, పరాయి పాలనకు గులాంగిరీ చేస్తున్నారనే విషయాన్ని కూడా రచయితలు మరిచిపోలేదు. ప్రత్యేక తెలంగాణా ఉద్యమం తొలి దశ నుంచి నేటిదాకా తెలంగాణా కోసం ప్రాణ త్యాగం చేసిన ఉద్యమ సూర్యులు మళ్లీమళ్లీ పుట్టుకొస్తారనే సత్యాన్ని కూడా వింగడించారు.

తెలంగాణ ఉద్యమంలో పాట పాడని, పాట వినని వ్యక్తి ఉండడంటే అతిశయోక్తి కాదు. అంత ప్రబలంగా ప్రజల్లోకి వెళ్ళింది. కార్లమార్క్స్ అన్నట్టు 'పోరాడితే పోయిది ఏమి లేదు. బానిన సంకెళ్ళు తప్ప' అన్న నానుడి ఎంత బలంగా ప్రజల్లో ముద్ర వేసిందో తెలంగాణలో కూడా ఒకొక్క పాట అంతే స్థాయిలో ముద్ర వేసింది. పండితుడైనా, పామురుడైనా పాడుకునేది పాట ఒక్కటే. పాటలో రచయిత రెండు రకాలుగా దర్శనమిస్తాడు.

1. పాటలో రచయిత తన గురించి చెప్పడం
2. పాటలో రచయిత ఇతరుల (దేశం, ప్రాంతం, మిగిలిన సమస్యలు) గురించి చెప్పడం కనిపిస్తుంది. పాట

రాసుకునే వ్యక్తి (రచయిత) కొన్ని సందర్భాల్లో తన జీవితమే
పాటగా రానుకుంటాడు. మరికొన్ని సందర్భాల్లో సమస్యే
ప్రధానంగా రానుకుంటాడు. ఈ సంకలనంలో రాసిన పద
మూడు పాటలు రెండో రకానికి చెందినవే. అందరూ సమస్యల
గురించి రాసినవే. వ్యక్తి కంటే వ్యవస్థ గురించి రాసిన ఏ
సాహిత్యమైనా చిరకాలం ఉంటుందని అనడంలో సందేహం
లేదు. పది జిల్లాల్లో ఉన్న పాటల రచయితలు కూడా దాదాపు
రెండో రకానికి చెందిన వారే. బహుశా సమైక్యాంధ్రలో తీను
కుంటే పాటలు పాడే కళాకారులు ఎక్కువ శాతాన్ని కల్గి ఉన్న
ప్రాంతం తెలంగాణే. తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు
కమిటీలు వేసినప్పుడు, చర్చలు జరుగుతున్నప్పుడు, రాజకీయ
భేరాలు జరిగినప్పుడు కవులు, రచయితలు వెనువెంటనే
స్పందించి పాటలు, కవిత్వాలు రాసి ప్రజల్ని చైతన్య వంతుల్ని
పరిచారు. ఆ పని పాట ఎక్కువగా చేసిందని భావించవచ్చు.
పాట ఒక తిరుగుబాటు. పాట ఒక తుఫాను. పాట ఒక ఉత్తే
జాన్ని ఇచ్చేది. పాటకు ఎల్లలు లేవు. పాటకు దిక్కులు లేవు.
పాటకు భాష కంటే భావమే ముఖ్యం. పాట అణగారిన చేతితో
ఒక ఆయుధం. ఒక తరం నుండి మరొక తరానికి వారసత్వం
పాట. పాటే ఒక ఆయుధం. పాటకు చైతన్యమే తప్ప మరణం
లేదు.